W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-11-2025

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు

### మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి



05

మణుగూరు పట్టణంలో పార్టీ కార్యాలయం వివాదం నేపథ్యం లో సోషల్ మీడియాలో ప్రేరేపించే పోస్టులు పెట్టొద్దని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం పార్టీ ఆఫీసు విషయమై రెండు రాజకీయ పార్టీల మధ్య చోటుచేసుకున్న గొడవను కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో వివిధ రూపాల్లో ప్రచారం చేస్తూ ప్రజల్లో ఉద్రిక్తత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

# మధిరలో హత్యల పరంపర

## భట్టి తీరుపై సీపీఐ(ఎం) తీవ్ర ఆరోపణలు

- హంతకులను భట్టి కాపాడుతున్నాడంటూ ఆగ్రహం
- ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో ఇటీవల జరుగు తున్న హత్యల పరంపరపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన విప్లవకారుడు సామినేని రామా రావు హత్య కేసు విచారణలో పోలీసుల తీరుపై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు తీవ్రంగా మండిపడ్డారు.





06



03

## వానొచ్చే.. వరదొచ్చే..!

- రోడ్లపై వర్షపు నీరు నిల్వ
- ఇబ్బందుల్లో వాహదారులు ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం జోరు వార కురిసింది. అర్ధగంటకు పైగా జోరుగా వర్షం రావడంతో వరదొచ్చింది. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పారడంతో పాటు నిల్వ ఉండడంతో ఇటు వాహనదారులు అటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మళ్లీ గత రెండు రోజుల నుండి వర్షాలు మొదలు కావడంతో ప్రజలకు అసౌకర్యంగా మారింది.



05

## ప్రజల భద్రత పట్ల నిర్లక్ష్యం

అశ్వారావుపేట పట్టణ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యం లో బ్యాంకు వినియోగదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. రహదారి తవ్వ కాల కారణంగా బ్యాంకు ప్రవేశద్వారం వద్ద మట్టి, యంత్రా లు, అడ్డంకులు ఏర్పడి ఖాతా దారులు లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.



07

## పక్కా ప్రణాళికతో కూలీలకు ఉపాధి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కా ప్రణాళికతో నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు, ప్రజల అవసరానికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని జాతీయ గ్రామీణ ఉపాది . హామీ ఏపీఓ రామారావు అన్నారు. ఏపీఓ గా నూత నంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జూలూరుపాడు మహా పత్రిక ప్రతినిధితో మాట్లాడా రు.

FOLLOW: @ANNTELUGU
5-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మట్టి మాఫియా దందాపై చర్యలు

- రెండు ట్రాక్టర్లు స్వాధీనం
- కలెక్టర్ ఆదేశాల తర్వాత కూడా అక్రమ రవాణా కొనసాగింపు
- అనుమతి లేకుండా దబ్బతోగు నుంచి అశ్వారావుపేటకు మట్టి తరలింపు
- ఎస్ఐ యయాతి రాజు నేతృత్వంలో పోలీసుల సీజ్ చర్య

**అశ్వారావుపేట, మహా:** జిల్లా కలెక్టర్ ఆదేశాల అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టినా, అక్రమ మట్టి రవాణా మాత్రం ఆగలేదు. చట్టాన్ని సవాలు చేస్తూ మట్టి మాఫి యా దందాను కొనసాగించిన కేటుగాళ్లపై పోలీసులు దాడులు నిర్వహించారు. సోమవారం అశ్వారావుపేట మండలంలోని దబ్బతోగు గ్రామం నుంచి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కేశప్పగూడెం సమీపంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ యయాతి రాజు నేతృత్వంలో సిబ్బంది ఈ చర్య చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపా రు. అక్రమ మట్టి రవాణాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.






## నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

**ఖమ్మం,మహా:** నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు.

# అడవిపంది వేట

- వేటగాడిని అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు
- మామిళ్లగూడెం అటవీ ప్రాంతంలో ఉచ్చులతో వేట
- మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు
- వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు

**అశ్వారావుపేట/ములకలపల్లి మహా:** ములకలపల్లి మండలం పరిధిలోని మామిళ్లగూడెం అడవిలో మంగళవారం వన్యప్రాణి వేట ఘటన వెలుగు చూసింది. ఉచ్చులు పెట్టి అడవిపందిని వేటాడి చంపిన వ్యక్తిని అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తేమామిళ్లగూడెం అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి ఉచ్చుల సహాయంతో అడవిపందిని వేటాడి చంపినట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. వెంటనే స్పందించిన ములకలపల్లి అటవీ క్షేత్రాధికారి (రేంజర్) రవికిరణ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వేటగాడిని పట్టుకున్నారు. తదనంతరం మృతి చెందిన అడవిపంది మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ములకలపల్లికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అటవీ శాఖ అధికారులు, నిందితుడిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన





చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అడవి జంతువులను వేటాడటం చట్టరీత్యా నేరమని, వన్యప్రాణులకు హాని కలిగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని అటవీ అధికారులు హెచ్చరించారు.

## చేప పిల్లల విడుదలకు కార్యాచరణ అమలు



**ఖమ్మం, మహా:** నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 –40 ఎం.ఎం., 80–100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

# ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం సాధించాలి




**భద్రాద్రి బ్యూరో, మహా:** ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందే అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ ఎస్ టి ఐ, ఎఫ్ ఎఫ్ ఎస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మూడు నెలల ఫర్నిచర్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొనదలచిన అభ్యర్థులు ఈనెల ఐదో తేదీ లోపు క్రింది గూగుల్ ఫారం ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. గూగుల్ ఫారం: https://tinyurl.com/4zv2bn67, వివరాలకు ఫోన్ నంబర్లు: 79958 06182, 77994 70817 సంప్రదించాలని తెలిపారు. ఫర్నిచర్ డిజైన్‌లో అభ్యర్థుల ప్రతిభను అంచనా వేసేందుకు (డ్రాయింగ్ టెస్ట్ గురువారం) ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఈనెల 15 వ తేదీ నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుందని, అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు జిల్లా యంత్రాంగం సిఎస్ఆర్ సహకారంతో అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫర్నిచర్ తయారీ రంగంలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు.


# మారప్పగూడెంలో నీటి ఎద్దడి

## పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన



**దమ్మపేట, మహా:** మారుమూల పల్లె గ్రామమైన మారప్పగూడెం గిరిజన కుటుంబాలకు నీటి ఎద్దడి సమస్య ఎదురైంది. దీంతో మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్థులు ఆందోళనకు దిగారు. వివరాలు పరిశీలిస్తే మండల పరిదిలోని మారప్పగూడెం పంచాయతీ లో కొన్ని వీదులకు మిషన్ భగీరథ నీటినే పంచాయతీ సిబ్బంది అందిస్తున్నారు. మరికొన్ని వీదులలో ఉండే వారికోసం పంచాయతీ నుండి త్రాగునీరు ఇవ్వడం లేదని ఆందోళన చేపట్టారు. బోరు ,మోటార్ లకు పంచాయతీ నుండి నిధులు లేనందున సక్రమంగా ఇవ్వలేక పోతున్నారా..లేక సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా..అనే అంశంపై మండల స్ధాయి అదికారులు ఆరా తీయాలని స్ధానికులు కోరుతున్నారు. అంతేగాక వీదులలో ఉన్న చెత్తా చెదారం కూడా సక్రమంగా తొలగించడం లేదని ,దాని వలన దోమలు విజృంభించి అనేక రోగాలబారిన పడుతున్నామని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు



**ఖమ్మం,మహా:** ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయిం పు చేశామని అదనపు కలెక్టర్ పి. శ్రీని వాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసి మాట్లాడుతూ, నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, ఈడిఎం దుర్గా ప్రసాద్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను ఆశ్రయించకండి



**నేలకొండపల్లి, మహా:** రైతులు దళారులను ఆశ్రయించవద్దని కూసుమంచి వ్యవసా య సహాయ సంచాలకులు సతీష్ సూచిం చారు. మండలం లోని ఆచార్లగూడెం, అనాసాగారాం గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ను అందించేందుకు కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర ను పొందాలని సూచించారు. రైతాంగం కోసం మండలం లోని 20 కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో యం.రాధ, డీసీఎంఎస్ సిబ్బంది నవీన్, గోపి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వానొచ్చే.. వరదొచ్చే



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం జోరు వార కురిసింది. అర్ధగంటకు పైగా జోరుగా వర్షం రావడంతో వరదొచ్చింది. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పారడంతో పాటు నిల్వ ఉండడంతో ఇటు వాహనదారులు అటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మళ్లీ గత రెండు రోజుల నుండి వర్షాలు మొదలు కావడంతో ప్రజలకు అసౌకర్యంగా మారింది. భారీ వర్షం కురిస్తే చాలు రోడ్లపై వరదనీరు చేరడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన సెంటర్లో డ్రైనేజీ సదుపాయం లేని కారణంగానే వర్షం వచ్చినప్పుడల్లా వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉంటుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ సింగరేణి ప్రధాన స్టేడియం వద్ద వరద నీరు పేరుకుపోయిన కారణంగా వాహనాలు రాకపోకల సమయంలో అసౌకర్యాన్ని తలపిస్తున్న పరిస్థితి నెలకొంది. అదేవిధంగా సింగరేణి ప్రధాన కార్యాలయం సింగరేణి ప్రధాని ఆసుపత్రి వద్ద కూడా రోడ్లపై వరద నీరు పారి నిల్వ ఉంటుంది. అధికారుల స్పందించి ప్రధాన సెంటర్ల రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ సదుపాయాన్ని కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి బ్యూరో, మహా:** పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ పరిశుభ్రత విద్యార్థుల హాజరు సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారని ఉపాధ్యాయులను అడిగి ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల భాగస్వామ్యంతో తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదని అది ఒక సమగ్ర ప్రక్రియ అని అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**నేలకొండపల్లి, నవంబర్ 4 మహా:** అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాల రాసిందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్ విమర్శించారు. మంగళవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో సిఐటియు 11వ మండల మహాసభ జరిగింది. తొలుత ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంఘం జెండాను విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మ విష్ణువర్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలంగా కార్మికుల బతుకులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని స్థానంలో 12 నుండి 14 గంటల వరకు పెంచడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత 49 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు పని భద్రత లేకపోవడంతో పాటు నిత్యం వారి సమస్యల మీద పోరాడే కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ కూడా లేకుండా చేశారన్నారు. కార్మికుల హక్కులు కాపాడాలంటే కార్మికులంతా ఐక్యం కావాలని కేంద్ర ప్రభుత్వంపై




సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ అవకాశాలు కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని, గ్రామ దీపికలు, అంగన్వాడీల ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ రంగం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు లో ఉన్న కార్మికుల డబ్బులను కార్మికులకే కేటాయించాలని, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, లేబర్ ఆఫీసులో పెండింగ్లో ఉన్న ప్రమాద బీమాను బాధిత కుటుంబాలకు చెల్లించాలని లేనియెడల రానున్న కాలంలో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు మండల కన్వినింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పగిడికత్తుల నాగేశ్వరరావుతో పాటు సభ్యులుగా చెరుకు శ్రీను, నాగయ్య, జ్యోతి, హసీనా, ఆంజనేయులు, మైసయ్య, వీరయ్య, సుధాకర్, వెంకటలక్ష్మి, రాణి, కాల్వ కోటేశ్వరరావు, గాదే వెంకటేశ్వర్లు, సుగుణ, రామారావు, రత్నం, స్టాలిన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ షేక్ బషీరుద్దీన్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు కోటేశ్వరి, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి



**భద్రాద్రి బ్యూరో, మహా:** జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 రకాల సమస్యలు లేకపోవడంతో బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పత్తి కొనుగోలు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## సింగరేణి కౌన్సిలింగ్ పేరుతో భయభ్రాంతులు సృష్టిస్తోంది

**మణుగూరు, మహా:** కార్మికులను గైర్హాజర్ పేరుతో సింగరేణి యాజమాన్యం భయభ్రాంతులకు గురిచేస్తోందని సిఐటియు నేత వల్లూరి వెంకటరత్నం తీవ్రంగా విమర్శించారు. మంగళవారం యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం కౌన్సిలింగ్ పేరుతో అనవసర ఒత్తిడులు తెస్తోందని, ఎప్పుడో ఒకసారి అనివార్య కారణాల వలన మస్టర్లు తగ్గిన కార్మికులకు నోటీసులు జారీ చేయడం అన్యాయమన్నారు. కౌన్సిలింగ్ ద్వారా నిజంగా గైర్హాజరయ్యే కార్మికులను సరిదిద్దడం సంతోషకరమైన విషయం కానీ, అదే పేరుతో నిరంతరం విధులకు హాజరవుతున్న కార్మిక కుటుంబాలను వేదించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. యాజమాన్యం 150 మస్టర్లు ఇచ్చి, ప్రతి నెల 20 మాస్టర్లు తగ్గితే కౌన్సిలింగ్ రావాలని నోటీసు బోర్డులు వేయడం సమర్ధనీయం కాదని, ఈ విధానం వెనుక దాగి ఉన్న ఉద్దేశాలను కార్మిక సంఘాలు బట్టబయలు చేయాలని సీఐటీయూ యూనియన్ డిమాండ్ చేసింది. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం ముందు దోబూసులాడే తీరును విడనాడి, కార్మికుల పక్షాన గళం వినిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు లక్ష్మణరావు, రామ్మూర్తి, ఈశ్వరరావు, విల్సన్ రాజు, ప్రభాకర్ రావు, బుచ్చిరెడ్డి, బిక్షపతి, సాయి కృష్ణ, శ్రీకాంత్, సుమన్, ముజఫర్, రామకృష్ణ, విజయ్ కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో ఆరా

**నేలకొండపల్లి,మహా:** మండలం లోని శంకరగిరితండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పై స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండల పరిషత్, రెవిన్యూ అధికారులు మంగళవారం జాయింట్ విచారణ చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల ను పొందిన లబ్ధిదారులు ఇళ్లలో ఉండటం లేదని...కొంత మంది విక్రయిస్తున్నారని స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాగా తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ లు జాయింట్ గా విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఇంట్లో ఉంటున్న వారి గురించి ఆరా తీశారు. రెండు ఇళ్లు ఖాళీగా ఉండటంతో వారిని పిలిపించి ఇంట్లో ఉండాల్సిందేనని లేకుంటే రద్దు చేస్తామని ఆదేశించారు. అదే విధంగా అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు 'చేశారని పేర్కొన్నారు. వారికి స్థలం ఉన్నందున్న రెండింటిలో ఒకటి రద్దు "చేసుకోవాలని సూచించారు. ఈ విచారణ లో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్, జీపీవో జానకిరాములు, పంచాయతీ కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించాలి

**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఒత్తిడిని అధిగమించే మార్గాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంవీటీసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



ప్రస్తుత కాలంలో ప్రతి ఉద్యోగి ఎన్నో రకాల ఒత్తిడులను ఎదుర్కొంటున్నారని, శారీరక–మానసిక సమతుల్యత కోసం సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం, సమయపాలన ఎంతో అవసరమని తెలిపారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబానికి సమయం కేటాయిస్తే ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంపాక్ట్ సంస్థకు చెందిన స్పెషలిస్ట్ ట్రైనర్ జవ్వాది వెంకటేశ్వరబాబు మాట్లాడుతూ.. జీవితంలో ఒత్తిడిని అధిగమించడం అనే అంశంపై పవర్ పాయింట్ ప్రదర్శనతో శిక్షణ ఇచ్చారు. ఉద్యోగులు ఎదుర్కొనే రోజువారీ సవాళ్లు, పనిభారం, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం మధ్య సమతుల్యత, ధ్యానం, ప్రాణాయామం, వ్యాయామం వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జీఎం దుర్గం రామచందర్ ట్రైనర్ జవ్వాది వెంకటేశ్వరబాబును సన్మానించి, ఇటువంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఉత్సాహం, ఉత్పాదకత పెంపొందిస్తాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి శ్రీనివాసచారి, ప్రాజెక్ట్ అధికారి వీరభద్రరావు, ఏరియా రక్షణ అధికారి డి వెంకటరామారావు, ఏజీఎం (ఐఇడి) సిహెచ్ రాంబాబు, డివై సిఎంఓ జ్యోతిర్మై, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, ఏజెంట్ కొండాపురం వేణుమాధవ్, డిజిఎం (స్టోర్స్) రామకృష్ణ, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, క్వాలిటీ హెచ్ఓడి నాగరమేశ్, డిజిఎం (కేఎస్హెచ్‌పీ) గౌడే తదితర విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల సదనాన్ని పరిశీలించిన మెజిస్ట్రేట్ సూరిరెడ్డి



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధి లోని శివలింగాపురం బాలల సదనాన్ని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సదన పరిసరాలను పరిశీలించిన ఆయన చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. సదనం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సౌకర్యాల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఆనందంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సూచిం చారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు రవికుమార్, విజయరావు, పద్మావతి, పోషం భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు




**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో పార్టీ కార్యాలయం వివాదం నేపథ్యంలో సోషల్ మీడియాలో ప్రేరేపించే పోస్టులు పెట్టొద్దని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం పార్టీ ఆఫీసు విషయమై రెండు రాజకీయ పార్టీల మధ్య చోటుచేసుకున్న గొడవను కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో వివిధ రూపాల్లో ప్రచారం చేస్తూ ప్రజల్లో ఉద్రిక్తత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వీడియోలు, పోస్టులు పెట్టిన వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శాంతిని పాటించి సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రజల భద్రత పట్ల నిర్లక్ష్యం

- ప్రత్యామ్నాయ మార్గాలు తప్పనిసరి
- రోడ్డు విస్తరణతో బ్యాంకు సేవలకు అంతరాయం
- గేటుకే అత్యవసరమైతే మాత్రమే రండి బోర్డు
- పరిస్థితిని అర్థం చేసుకోవాలంటూ బ్యాంకు విజ్ఞప్తి
- మరమ్మతులు పూర్తయ్యే వరకు పరిమిత సేవలు మాత్రమే





**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట పట్టణ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో బ్యాంకు వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రహదారి తవ్వకాల కారణంగా బ్యాం కు ప్రవేశద్వారం వద్ద మట్టి, యంత్రా లు, అడ్డంకులు ఏర్పడి ఖాతాదారులు లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బ్యాంకు సిబ్బంది వినూత్న నిర్ణయం తీసుకున్నారు. గేటుకు నోటీస్ బోర్డు వేలాడదీసిరోడ్డు పనుల కారణంగా కార్యకలా పాలు తాత్కాలికంగా అంతరాయానికి గుర య్యాయి. దయచేసి అత్యవసరమైతే మాత్రమే బ్రాంచ్‌ను సందర్శించండి అని సూచించారు. ఖాతాదారుల సౌకర్యం కోసం మరమ్మతులు పూర్తయ్యే వరకు పరిమిత సేవలు మాత్రమే అందించనున్నట్లు బ్యాంకు యాజమాన్యం తెలిపారు. రహదారి పనులు పూర్తైన వెంటనే సాధారణ కార్యకలాపాలు పునరుద్ధరిం చనున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బ్యాంకు లోపలికి ప్రవేశించడానికి మార్గం లేకపోవడంతో గేటుకు నోటీసు బోర్డు తగిలించడం ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రధాన పట్టణాల్లో నిత్యం వందలాదిమంది వచ్చే బ్యాంకులు ప్రత్యామ్నాయ మార్గం లేకుండా ఇలా ఉండటం అత్యంత ప్రమాదకరమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ముందుగా పరిస్థితి తెలిసి ఉండటంతో నోటీసు బోర్డు పెట్టారు, కానీ లోపల మనుషులు ఉన్నప్పుడు అనుకోని ప్రమాదం జరిగి ఉన్న ఒక్క రహదారి మూసుకుపోతే లోపల ఉన్న వారి పరిస్థితి ఏమిటి? బయటకు రావడానికి మార్గం లేకపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బ్యాంకు కార్యకలాపాలకు తాత్కాలిక ఆటంకం కలగడం పర్వాలేదనుకున్నా, ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట లాంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో, రద్దీగా ఉండే బ్యాంకులకు ప్రత్యామ్నాయ మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. లేకపోతే ప్రమాదాలు తప్పవు అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**తల్లాడ, మహా:** ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం కల్పించిన అన్ని అనుమతులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డి ఎం అండ్ హెచ్ ఓ డి .రామారావు అన్నారు. మంగళవారం డిఎంహెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో శ్రీ సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ ను. ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ ను హాస్పటల్ నిర్వహణకు ప్రభుత్వ అనుమతులతో కూడినఅవసరమైన అన్ని సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రజలకు మరుగైన వైద్య సేవలు అందించాలని , సీజనల్ వ్యాధుల ప్రభలుతున్న తరుణంలో జాగ్రత్తలు పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆయన వెంట డాక్టర్ మహేష్, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సూపర్వైజర్ కే. పెద్ద పుల్లయ్య, పలువురు సిబ్బంది ఉన్నారు.



## హత్య రాజకీయలపై నిరసన ర్యాలీ



**కారేపల్లి, మహా :** సీపీఐ(ఎం) ఉమ్మడి రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు రైతు సంఘం నాయకులు సామినేని రామారావు హత్యను నిరసిస్తూ కారేపల్లి లో సీపీఐ(ఎం) శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టారు. కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుండి ప్రదర్శనగా బస్టాండ్ సెంటర్ చేరుకోని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు సంఘీ భావం తెలిపారు. ఈసం దర్బంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ లు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నియోజవర్గం మధిర గహత్యా రాజకీయలకు వేదికగా నిలుస్తుందని విమర్శించారు. ఎందరో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ గుండాలు పొట్టపెట్టుకుంటున్నారన్నారు. ఆజాత శత్రువు, ప్రజాసమస్యలపై నిరంతర పోరాడే సీపీఐ(ఎం) నేత సామినేని రామారావును కత్తుల తో పొడిచి హత్య చేయటం దుర్మార్గమ న్నారు. హత్య జరిగి ఐదు రోజులు గడిచినా నిందుతు లను పట్టుకోక పోవటంతో ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమ న్నారు. హత్యకు కారకుల్కైన వారు గ్రామంలోనే తిరుగుతున్న అదుపులోకి తీసుకోకపోవడం కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు నిందితులను శిక్షించకపోతే ఆందోళనలను ఉదఅతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, ముక్కా సీతారాములు, కరపటి రాంబాయమ్మ, మండల కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య, జీ. వెంకన్న, అజ్మీర శోభన్ బాబు, కల్తీ రామచంద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, తేజావత్ చందర్, కరకపల్లి రాయమల్లు, కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, కారేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు

## వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

**ఖమ్మం,మహా:** జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలపనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులు, కెజిబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు. ఎఫ్.ఆర్.ఎస్, అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలకమని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు.



FOLLOW: @ANNTELUGU
5-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మధిరలో హత్యల పరంపర

## భట్టి పాలనపై సీపీఐ(ఎం) తీవ్ర ఆరోపణలు



**ఖమ్మం సిటీ, మహా:** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో ఇటీవల జరుగుతున్న హత్యల పరంపరపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన విప్లవకారుడు సామినేని రామారావు హత్య కేసు విచారణలో పోలీసుల తీరుపై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు తీవ్రంగా మండిపడ్డారు. రామారావు హత్య జరిగి ఐదు రోజులు గడుస్తున్నా, నిందితులను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ముఖ్యంగా సీపీ సునీల్ దత్ తాత్సారం ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోందని పోతినేని విమర్శించారు. హంతకులను కాపాడే విధంగా విచారణ సాగుతోందని, బాధితులైన రామారావు కుటుంబ సభ్యులనే పోలీసులు వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. రామారావు భార్య స్వయంగా నిందితుల పేర్లను పిటీషన్‌లో పేర్కొన్నప్పటికీ, పోలీసులు ఆ దిశగా విచారణ చేయడం లేదని అన్నారు.పోతినేని సుదర్శనరావు మాట్లాడుతూ, భట్టి విక్రమార్క అధికారంలోకి వచ్చినప్పుడల్లా మధిరలో గూండాయిజం మరియు రాజకీయ హత్యల పరంపర మొదలవుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో పందిళ్లపల్లిలో అలవాల శ్రీనివాస్, గోవిందాపురంలో ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్యలకు సైతం భట్టి పాలనలోనే రాజకీయ ప్రేరణ ఉందని ఆయన ఆరోపించారు. సీపీ సునీల్‌దత్ ఈ హత్యను రాజకీయ హత్యగా పరిగణించకపోవడం దుర్మార్గమన్నారు. నిందితులు బహిరంగంగా "మాకు సార్ ఉన్నారు, మేడం ఉన్నారు" అని చెబుతుండడంపై ఉపముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ?ఈ విచారణ తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, అధికార పార్టీకి చెందిన హంతకులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని, దీనికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విచారణ ప్రారంభం కాకముందే 'ఇది రాజకీయ హత్య కాదు' అని సీపీ ప్రకటించడం పక్షపాతానికి నిదర్శనమన్నారు. చట్టబద్ధంగా న్యాయం జరగకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని పోతినేని సుదర్శనరావు హెచ్చరించారు. హంతకులను పట్టుకునే వరకు సీపీఐ(ఎం) విశ్రమించదని, ఉద్యమాలతోనే సమాధానం చెబుతామని నాయకులు స్పష్టం చేశారు.

## 6న మాజీ వార్డ్ మెంబర్ అచ్చమ్మ సంస్మరణ సభ



**తల్లాడ, మహా:** ఈనెల ఆరవ తేదీన గురువారం తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ రెడ్డెం అచ్చమ్మ దశదినకర్మ సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు ఆమె కుమారులు రెడ్డెం రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి తెలిపారు. 2004 సంవత్సరంలో నారాయణపురం గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గా విజయం సాధించి స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. వార్డులోని నూతన రహదారులు ఏర్పాటు, వీధిలైట్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. సంస్మరణ సభ గ్రామంలో నిర్వహిస్తున్నామని, ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.

## ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**దమ్మపేట, మహా:** మండల కేంద్రంలో ని గాయత్రీ సంజీవని ఆశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 6 వతేదీన నిర్వహించే ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్ సుస్థిర మూర్తీజీ కోరారు. ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు హేమంత్ కుమార్ చే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందిస్తారని తెలిపారు. ఉదయం 9 గం.లకు ముందుగా టోకెన్ ద్వారా తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు.


## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి



**నేలకొండపల్లి, మహా:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలప తిరావు సూచించారు. మండలంలోని కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాల లో నిర్వహించిన మండల స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు....తెలంగాణ ప్రభుత్వం విద్య తో పాటు, క్రీడలను ప్రోత్సాహిస్తుందని అన్నారు. క్రీడల వలన విద్యార్థుల మధ్య స్నేహభావం పెంపొందించుకోవచ్చునని పేర్కొన్నారు. దేహదారుడ్యం కు ఎంతోగానే దోహదపడుతాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహం తో క్రీడలలో ప్రతిభ ను చూపాలని అన్నారు. క్రీడల ప్రోత్సాహం తో క్రీడలలో ప్రతిభ ను చూపాలని అన్నారు. క్రీడల నిర్వహణ కోసం శ్రమించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ కోటేశ్వరరావు,వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్ మిక్కిలి జోసెఫ్, ప్రగతి, మరియప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం

**ఖమ్మం, మహా:** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం



**దమ్మపేట, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తమ సత్తా చాటుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వివిద రాజకీయ పార్టీలు టిడిపి తో కలిసి పొత్తులు ఏర్పాటు చేసి విజయం సాధిస్తామని.అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు కాసాని కిష్టమోహన్, అశ్వారావుపేట టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ కట్రం స్వామి దొర, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కట్టం ఎర్రప్ప సొసైటీ చైర్మన్ ,దమ్మపేట ములకలపల్లి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా.తేల చెన్నయ్య, వెంకటేశ్వరరావు, తెలుగు రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, నాయుడు బాబురావు, భోగి సత్యం, చక్రపు ప్రసాదు, పారు పల్లి భద్రం, ఎస్ కే మౌలాలి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**నేలకొండపల్లి, మహా:** కార్తీక పౌర్ణమి సందర్భంగా నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. ఈ పోటీలను మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు..గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు జాతీయ స్థాయి వరకు రాణించాలని సూచించారు. యువత మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని అన్నారు. కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను కాపాడాల్సిన భాధ్యత నేటి యువత పై ఉందని అన్నారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, యం. సుధీర్, పగిళ్ల ఆశోక్, 'వెంకన్న, రెడ్డబోయిన నవీన్: ఎన్. బాబు తదితరులు పాల్గొన్నారు.



# వినోదాల కోసం దొంగతనాలు

## అశ్వారావుపేట పోలీసుల చెరలో బైక్, మేకల దొంగలు

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట పోలీసులు వరుసగా రెండు దొంగతన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. ఇటీవల అశ్వారావుపేట మండలం అనంతారం గ్రామంలో ఇంటి ముందు నిలిపి ఉంచిన మోటార్‌సైకిల్‌ను దొంగిలించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం ఎస్ఐ అఖిల నేతృత్వంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో రేపన నాగు అనే వ్యక్తిని దొంగిలించిన బైక్‌పై ప్రయాణిస్తుండగా పట్టుకున్నారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా, ఉట్లపల్లి ప్రధాన రహదారిపై ఎస్ఐ యయాతిరాజు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో గ్లామర్ బైక్‌పై మేకను తీసుకెళ్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన సున్నం నాగేంద్రబాబు అని తేలింది. గత రెండు నెలలుగా అశ్వారావుపేట పరిసర ప్రాంతాల్లో 15 మేకలను దొంగిలించి, వాటిని తక్కువ ధరకు మటన్ షాపులకు విక్రయించి వచ్చిన డబ్బును వినోదాలకు ఖర్చు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. పోలీసులు పంచనామ నిర్వహించి నాగేంద్రబాబును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అశ్వారావుపేట పోలీసులు తెలిపారు.



## పోలీస్ స్టేషన్‌పై దాడి ఘటనలో నలుగురు రిమాండ్



**జూలూరుపాడు, మహా:** గత నెల  అక్టోబర్ 30 న జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పై దాడికి ప్రయత్నించిన, అన్నారుపాడు గ్రామా నికి చెందిన 14 మంది వ్యక్తులపై కేసు నమో దైన విషయం పాఠకులకు విధితమే, వారిలో బాణోత్ సురేష్, బాణోత్ రమేష్, లకావత్ రోజా, బాదావత్ జవహర్‌లాల్‌ను మంగళ వారం అదుపులోకి తీసుకుని  రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బాధావత్ రవి తెలిపారు. మిగతా వారిని కూడా త్వరలోనే రిమాండ్ కు పంపడం జరుగుతుందని అన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవి తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని జూలూరుపాడు ఎస్సై రవి హెచ్చరించారు.

## ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తా



**జూలూరుపాడు, మహా:** ఇటీవల కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఎంపీడీవోగా ఎంపికైన అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో భాగంగా జూలూరుపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూరేటి అజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన జూలూరుపాడు మహా పత్రిక ప్రతినిధితో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన అనంతరం తొలిసారిగా జూలూరుపాడు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని, ముందుగా అభివృద్ధిలో భాగంగా గ్రామాల్లో ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తానని అన్నారు. పల్లె ప్రజలకు గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ఆయా శాఖల ఉద్యోగుల సమన్వయంతో పనిచేయటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్య, అంతర్గత రహదారుల మరమ్మత్తులు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఓ ప్రణాళిక ప్రకారం మండలంలోని అన్ని శివారు గ్రామాలను సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

## పక్కా ప్రణాళికతో కూలీలకు ఉపాధి, అభివృద్ధి పనులు





**జూలూరుపాడు, మహా:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కా ప్రణాళికతో నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు, ప్రజల అవసరానికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఏపీఓ రామారావు అన్నారు. ఏపీఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జూలూరుపాడు మహా పత్రిక ప్రతినిధితో  మాట్లాడారు. ఉపాధి హామీ పథకం 2026,27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల గుర్తింపు కోసం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక తయారైందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచే ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల నియామవళితో వాయిదా పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేనందున జిల్లా గ్రామాభివృద్ధి శాఖ సూచనల మేరకు మొదటి విడతగా అక్టోబర్ 15న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామస్తుల ఆమోదంతోనే పనుల గుర్తింపుకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సారి ఇందిరమ్మ ఇళ్ల పనులకు ఉపాధి హామీ పథకంలో అవకాశం కల్పించనున్నారు. ప్రణాళికలో భారీ వర్షాల నేపథ్యంలో పొలాల్లో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించడం, జల సంరక్షణకు కట్ట కాల్వలు, కందకాల తవ్వకాలు, ఇంకుడు గుంతలు నిర్మాణం వంటి పనులను అధిక ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. పథకంలోని 266 రకాల పనులను ఆయా గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభ ద్వారా పనులను గుర్తించడమే కాకుండా, ఆయా గ్రామాల్లో అవసరమైన పనులకు సంబంధించిన దరఖాస్తులను గ్రామ కార్యదర్శులకు కూడా అందజేయవచ్చని ఆయన తెలిపారు.